రాధ

రచన:
"చాయానాథ్"

'ప్రియమైన రాజుకు...

నీ రాధ...వ్రాయు లేఖాంశములు.

ఆనాడు నీవు నేనూ కలసి ఆ కోనేటి తీరాన కూర్చుండి మన భావి జీవితాన్ని గురించి చేసిన బాసలన్నీ మరచావనుకుంటాను. నేను ఆ నాడే చెప్పాను. 'మాటలు చెప్పడం సులభం గాని, ఆచరణలో పెట్టడం అతి కష్టం' ఆనాడు కాదని వాదించావు. ఈనాడు మాటలకూ చేతలకూ చాలా వ్యత్యాసముందని ఋజువు చేశావు. రెండు దినాల్లో తిరిగొస్తానని వెళ్ళావు. ఇంతవరకూ నీ జాడలే కానరావు. నీవు లేకపోవడంవల్ల నేను మానశికంగా చాలా బాధ పడుతున్నాను. కనీసం కార్డు వ్రాయడానికూడా తీరిక లేదనుకుంటాను. అవునులే! ప్రత్యక్షంలో ఒక లాగు, పరోక్షంలో మరొక లాగు ప్రవర్తించడం పెద్దలకు సహజం. అట్టే వ్రాసి నీ హృదయం నొప్పించడం నా కిష్టం లేదు. ఈ లేఖ చూచిన వెంటనే బయలుదేరి నీ 'రాధ' నొకసారి చూచిపోమని నాప్రార్థన. రాకకై ఎదురు చూస్తుంటాను. మిగతా విషయాలు ముఖస్తంగా...

ఇట్లు,
నీ 'రాధ'.

కార్డు మరొకసారి చదివాడు కొండలరావు తు. ఛ. లు. తప్పకుండా. ఎందుకో అతని ముహంలో అసూయ, ఆగ్రహం అంకురించాయి. వేపకాయలంత లేసి కళ్లు తాటికాయలంత లేసిగామారాయి. ఆ కళ్ళల్లో ఆవేశం పరవళ్ళు తొక్కుతుంది. ఒక్కసారి ఆ దేశం పట్టలేక పళ్ళు కొరికి కార్డు మధ్యకు మడత పెట్టి డ్రాయరు సొరుగులో వుంచాడు. ఆ విగ్రహంలో ఆ గ్రహం అంతకంతకూ అధిక మవుతుంది. 'ఇదిగో కాఫీ తీసుకొండి' అంటూ కాఫీ టేబిలుమీద పెట్టింది కరుణమ్మ. 'చిత్తం అక్కడుంచండి. తమ ముద్దు బిడ్డ రాజు చేష్టలు విన్నారా! 'నా రాజు' 'నా రాజు' అని పడి చస్తావ్, ముద్దించి నెత్తి కెక్కించుకుంటావు. కన్నాం. పెంచాం, విద్యాబుద్ధులు చెప్పించాం. అందుకు ప్రతిఫలం! పరువునట్టేట్లో కలుపుతున్నాడు.' అన్నాడు కొండలరావు. 'అదేమిటండీ! విడ్డూర్యం. యింతవరకూ మా అబ్బాయి అంతవాడు...ఇంతవాడు...యింద్రుడు...చంద్రుడు...అని యిరుగు పొరుగులవాళ్ళతో ప్రగల్భాలు పలికారే! ఇప్పుడు అలాంటివాడు... యిలాంటివాడు అంటారేమిటి? ఏమిటీ మీ మాటలు. ఉన్నవాడొక్కడు కదా యని ముద్దుగా చూసుకుంటున్నాను. అదీ తప్పేనా?, అంది కరుణమ్మ బుగ్గను వేలువేసుకొని.

'అవునవును. కాదుమరీ! లోకంలో నువ్వొకతవే కన్నావు కొడుకుని చాలు చాలించు నీ

నీతులు. అలా వాడిని వెనకేసుకురాబట్టే యింతవాడయ్యాడు.' అన్నాడు కొండలరావు.

'అబ్బబ్బ! అసలు సంగతేమిటండీ? దేనికీ రద్దాంతం. అసలు విషయం చెప్పకుండా ఎందుకలా క్రిందా మీదా పడతారు.' అంది. 'ఆ నోరు కొవ్వెక్కి! నీ ఏకైక పుత్రుడు రాజు పరాయివాళ్ళతో ప్రేమ కలాపాలు సాగిస్తున్నాడు...ప్రేమకలాపాలు. విన్నావా? అవున్లే! అందరితోపాటు వారికూడా స్వతంత్రంవుంది. అందుకని స్వతంత్రంగానే సాగిస్తున్నాడు వ్యాపారాలన్నీ? యిక నువ్వూ నేనూ ఎందుకు? అసలు వారి ననవలసిన పనిలేదు. యిదంతా నీ బ్రెయినింగు. ఇలా ప్రేమకలాపాల్లో ప్రాకులాడబట్టే స్కూలు ఫైనలు నాలుగు ఛాన్సులు, మెట్రికులేషను మూడు చాన్సులూ డింకీ కొట్టించాడు.' అంటూ సిగరెట్ ముట్టించి ఆ పొగలతో మేఘాలు సృష్టిస్తూ ప్రక్కనున్న బల్లపైన కాలు మోపి చిన్న విలన్ పోజిచ్చాడు.

'అవునవును! మీ అమ్మ మీకిచ్చిన బ్రెయినింగువల్లనే కాబోలు అయిదేళ్లు చదివారు. ఆరవ ఫారం. ఒక్కసారి తను గడచిన జీవితాన్ని పెళ్ళగించుకు చూస్తేసరి, మూతి చిట్లించుకుంటూ యింట్లోకి పోయింది.

రాజప్పుడే తిరిగొచ్చాడు వీధిలోంచి వెంట మరొక యువకుడుకూడా వున్నాడు. స్నేహితుడు కాబోలు. ఏదో సంభాషించుకుంటూ యిద్దరూ మేడమెట్లెక్కుతున్నారు. ఇదంతా క్రింద వరాండాలోంచి చూస్తున్న కొండలరావుగారి ఆగ్రహం అంచులు మించింది. రాజు ఛరచరా మేడ దిగివచ్చి 'ఉత్తరాలేమైనా వచ్చాయా నాన్నా?' అని మామూలు ధోరణిలో ప్రశ్నించాడు. 'ఆఁ. వచ్చాయి. ప్రేమ లేఖలు, నిన్నొకసారి రమ్మని వ్రాసింది నీ ప్రేయశి, వెళ్తావా?' అన్నాడు వ్యంగ్యంగా. కొండలరావు నూతన ధోరణికి రాజు ఆశ్చర్యపోయాడు. అతనికి, నవ్వాలో, ఏడ్వాలో అర్థం కాలేదు. 'ఏమిటి నాన్నా మీ మాటలు. ప్రేయసి యేమిటి? ప్రేమ లేఖలు యేమిటి?

మా ఖాతాదారులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు ఈ మహత్తరమైన దీపావళి శుభసమయములో నా హృదయపూర్వకమైన అభినందనములు !!

దయచేసి మీ ఆభరణాలను

జ్యోతి, సన్‌బ్రైట్, & అప్పోలో స్టార్

వజ్రములతోనే అలంకరించండి.

వివరములకు;

కె. అలగి మనవాలన్ శెట్టి

తపాలు పెట్టె నెం. 411 :;: తిరుచిరాపల్లి-8.

అంతా విచిత్రంగా వుందే!' అమాయకంగా అన్నాడు రాజు.' అవున్లే! B A. చదువుకని బస్తీకి వెళ్లి ప్రేమ పాశాలలో చిక్కుకున్న నీకు అంతా విచిత్రంగానే వుంటుందిలే. ఎన్నాళ్ళనుంచి జరుగుతుందీ అంతర్నాటకం. నిన్నుకన్న తల్లీ, తండ్రీ ఉన్నారని మరచావా?' పళ్ళు పటపట కొరికాడు.

'అంతర్నాటకం ఏమిటి' నాటకాలాడవలసిన అవుసరం నాకేముంది! మీరేదో మీనీడ చూచుకొని మీరే బ్రమపడుతున్నట్లున్నారు. మీరనుకున్నంత నీచుడు కాదీరాజు. ఇప్పటి మట్టు నేనొకర్ని ప్రేమించలేదు. మరొకరు నన్ను ప్రేమించనూ లేదు. ఇకముందు అలాంటి అవుసరమేమైనా వస్తే మీతోచెప్పే చేస్తాను.' సూటిగా సమాధానం చెప్పాడు రాజు.

'అబద్ధాలాడడానికికూడా అలవాటుండాలోయ్ రాజమ్మా! నీ ఉపన్యాసాలు నా దగ్గర కాదు. మరెవరి దగ్గరైనా చెప్పు. నువ్వేదో చదువుకొని పెద్దవాడివై మాకింత గౌరవం తెస్తావని ఆశపడ్డానేగాని యిలా మధ్యలో నీ బుద్ధి గడ్డి తింటుందనుకోలేదు.' అన్నాడు డ్రాయరు సొరుగులాగుతూ. ఇంతలో తండ్రీ కొడుకుల మధ్య ఏదో వాగ్వివాదాలు జరుగుతున్నాయని తెలిసిన కరుణమ్మ అక్కడకు వచ్చింది. 'ఏమిటమ్మా యిదంతా' అన్నట్లుగా ఓసారి తల్లివంక చూశాడు రాజు! 'అదేమో నాయనా! నీవేదో చెడు సావాసాలు చేస్తున్నావని అందుకు కారణం నా బ్రెయినింగేనని ప్రొద్దుటనుంచీ ఒకటే సాధింపు. అసలు విషయం చెప్పండీ అంటే చెప్పరు. ప్రొద్దుటనుంచీ యిదే వరుస.' అంది కొడుకుతో...

'ఇదిగో అబ్బాయిరాజు. నా సంగతి నీకు తెలియందికాదు. ఉన్నవాడిఒక్కడివని అల్లారుముద్దుగా చూస్తున్నాం. కంటికి రెప్పలా కాచుకుంటున్నాం. దూరపు కొండలు నునుపని పరిగెత్తకుండా మా యిష్ట నిష్టూరాల్లో మసలేనాసరే. లేదా కామకక్కుర్తికిలోనై పరకాంతల పాదాలకు దాసోహాలు చేయపూనావా నా ఆస్తిలో నీకు చిల్లిగవ్వకూడా దక్కదు. ఉన్న తోటా దొడ్డి ఏ ప్రేమ సమాజానికో వ్రాసేస్తాను. అలాంటి గొడవలేమీ లేకుండా తెలివిగలిగి మెలిగా వాసరే. లేదా ఈ యింట్లో నీకు స్థానం లేదు. అయినా వారైనా, కానివారైనా సరే మాతో ఒక్కటే మాట.' అని మందలించాడు. దాంతో రాజు హృదయం మరింత బరువెక్కింది. ఏంచేయాలో అతనికి తోచలేదు. దేనికైనా సంగతీ సందర్భాలుండాలి. తప్పులుంటే విప్పి చెప్పడం మంచిది. అంతేగాని అసలు విషయం చెప్పకుండా అలా నోరు పారేసుకోవడం మంచిపని కాదు. మీ యిష్టం. మీ ఆస్తులు మీ యిష్టం వచ్చినట్లు చేసుకొండి. నాకు చిల్లిగవ్వకూడా అక్కర్లేదు' విసురుగా వెళ్లబోయాడు.

కొండలరావు అడ్డంగా వెళ్లి పోస్టు కార్డు చేతికి అందించాడు' ఏమిటిది? దీన్నేమంటారు. ప్రేమ లేఖంటారా? శుభలేఖంటారా? చదివిన చదువులు దుర్వినియోగానికా కాదు. సద్వినియోగానికి. ఏం! మాట్లాడవు? ఎవరీరాధ? ఎన్నాళ్ళనుంచి సంబంధం?' మండి పడ్డాడు, కరుణమ్మ గుడ్లు మిటకరిస్తూ అలాగే నిల్చుండిపోయింది కొడుకింతవాడయ్యాడా అని! రాజు ఆ కార్డు మళ్ళీ మళ్ళీ చదువుకొని ఎందుకో తనలో తాను మురిసిపోయాడు. దాంతో కొండలరావు కోపం మరింత ఎక్కువైంది. రాజు మేడమీదున్న తన స్నేహితున్ని ఓసారి దిగిరావలసిందిగా ఆజ్ఞాపించాడు. కొండలరావు కరుణమ్మలు ఒకరి మొహాలొకరు చూచుకున్నారు. అర్థంకాక తికమకలయ్యారు. ఇంతలో రాజు మిత్రుడు క్రిందికొచ్చాడు. రాజు ఆ కార్డు అతనికందించాడు. ఇద్దరూ ఓ రెండు క్షణాలు ముసిముసి నవ్వులు నవ్వుకున్నారు.' నాన్నా! యీ రాధ మీరూహించిన నా ప్రేయసికాదు. ఇది ప్రేమలేఖ కాదు. వినమ్మా చెప్తా నీ రాధ చరిత్ర. ఈ ఉత్తరం వ్రాసింది నా ఆప్త దేమును. ఆహా! 'రాదా' యెంత రద్దాంతం మిత్రుడు. నేనంటే పంచప్రాణాలు పెడ చేశావమ్మా.'

తాడు. నాతోనే చదువుకుంటున్నాడు. అతని పేరు 'రాఘవరాజు ధనరాజు'. ముద్దుగా ఉంటుందని ఆ 'రాఘవరాజు' అనే దాంట్లో 'రా' 'ధనరాజు' అనేదాంట్లో 'ధ' ఈ రెండూ సమకూర్చి 'రాధ' అని నేనే సరదాగా పిలిచేవాన్ని అది రానురాను అందరికీ వాడికయింది. అంతే గాని కామకర్కశ్యత్వికిలోనై పరకాంతల పాదాలకు దాసోహం అనేటంతటి నీచున్ని కాదు. ఇదిగో అతనే యితను. ఈ వూరేదో పనిమీద వచ్చి యిలా వచ్చాడు. అమ్మా! ఈ వేళ నీ కోడలు 'రాధ' మనిట్లోనే భోంచేస్తుంది. ప్రిపరేషన్లన్నీ కమ్మగా వుండాలి' అంటూ రాజూ అతని మిత్రుడు నవ్వుకుంటూ మేడమీదికి పోయారు. కొండలరావు కిదంతా అగమ్య గోచరంగా తోచింది. విగ్రహానికి మల్లె చలనం లేకుండా నిలబడి పోయాడు. 'నేను చెప్పలేదూ! నా రాజు అలాంటి తప్పు పనులు చేయడని' మూతి విరుచుకుంటూ లోపలికి పోయింది.

'అను...అను... యింకా అను. నిన్నన మనీ, నన్ను పడమనీ వ్రాశాడా మాయదారి